# తిరస్కారాన్ని ఎలా ఎదుర్కోవాలి?

## లూకా 4:16-31

## పరిశీలన

రానున్న మెస్సీయాకు సంబంధించి, ఆయన మహిమ, ఆయన శక్తి, ఆయన చేసే ఆశ్చర్యకరమైన కార్యాలను గురించి పాత నిబంధన ప్రవచనాలు తెలిపాయి. ఏదియేలాగున్నా, ఉత్సాహంతోకూడిన ఈ ప్రవచనాలకు మధ్య, వింతైన లేఖన భాగమొకటి కన్పిస్తుంది: యెషయా 53:3లో "అతడు తృణీకరింపబడినవాడును ఆయెను మనుష్యులవలన విసర్జింపబడినవాడును ..." అని రాయబడియుంది. మెస్సీయా ప్రవచనాలలో ఆయన తృణీకరింపబడతాడనే చర్చనీయాంశం ఒకటి దారంలా అల్లుకుంటుంది.

క్రీస్తు తానే ఈ తృణీకారాన్ని గూర్చి మాట్లాడాడు. రానున్న దాని విషయంలో తన శిష్యులను సిద్ధపరచడానికిగాను, "మనుష్యకుమారుడు అనేక హింసలుపొంది, పెద్దలచేతను ప్రధానయాజకులచేతను శాస్త్రులచేతను ఉపేక్షింపబడి ..."అని ఆయనే తెలిపారు (మార్కు 8:31). "అయితే ముందుగా ఆయన అనేక హింసలు పొంది యీ తరము వారిచేత ఉపేక్షింపబడవలెను" అని ఆయన అన్నారు (లూకా 17:25).

దేవుని సేవకులలో తృణీకరింపబడినవారిలో యేసు మొదటివాడు కాదు. యిర్మీయా, యెహెజ్కేలు వంటి ప్రవక్తలు బోధించ నాజ్ఞాపింపబడినవారే. అయినా, వారిద్దరినీ వారి సందేశాన్ని ప్రజలు నిరాకరిస్తారని తెలియజేసారు. దీనితో వారు తంటాలు పడ్డారు. "దేవా, నేను నా కాంట్రాక్టును రద్దుపరచుకోవాలను కుంటున్నాను" అన్నట్టు అతడు (యిర్మీయా) మాటిమాటికి అనేవాడు.[1]

తక్కిన వాటన్నిటిలో మనుష్యులకు యిష్టం కానిది ఏమంటే – తిరస్కారమనేది జాబితాలో మొదటిగా నిలుస్తుంది.[2] నేను పసివాడినిగా ఉన్నప్పుడు, వస్తువులు తయారుచేసే వారివలన బహుమానాలు పొందడానికిగాని వారి వస్తువులను యింటింట తిరిగి అమ్మేవాడిని. విత్తనాలను, గ్రీటింగ్ కార్డ్సును, మరియు మంచిగా గృహాలను కట్టుకునే మాసపత్రికలను అమ్మాను. అమ్మడంలో బహు కష్టమైన సంగతి "వద్దు" అని చెప్పబడడం. ప్రాథమికమైన నా విధానం, "మీరు దీన్ని కొనడానికి యిష్ట పడరు, కదా?" అని నేను యింటిద్వారం ముందు నిలిచి అడుగుతాను. నిరాకరణను నేను ద్వేషిస్తాను.

ఈ తిరస్కారమనేది ఏ రూపంలో వచ్చినా మనుష్యులు సహించడం కష్టం. అది ప్రేమ నిరాకరింపబడడమే కావచ్చు. అది మరేదైనా కావచ్చు.

ట్రూత్ ఫర్ టుడేకు మాత్రమే కాకుండ యితర రూపంలోకూడ నేను రాతలు రాస్తూ ఉంటాను. కష్టమయ్యింది రాయడం కాదు. నిరాకరించే కాగితాలు వస్తుంటాయి – "నీవు రాసిన వాటిలో మాకు ఏమీ (యింటరెస్ట్) అభిలాషలేదు" అనే చిన్న కాగితాలు వచ్చినప్పుడు ఆ తిరస్కారాన్ని నేను ద్వేషిస్తాను.

తిరస్కరింపబడడమనేది నీకు కూడా యిష్టం లేకుండ పోవచ్చు. వస్తువుల అమ్మకంలోగాని, ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టుకొనడంలోగాని, తోటివారితో సంబంధాలు కలిగియుండడంలోగాని, ఎవరికిని తిరస్కరింపబడడం యిష్టముండదు. ఎవరిచేతనైనను తిరస్కరింపబడడాన్ని ఎవరూ యిష్టపడరు. తిరస్కరింపబడడమనేది ఎవరికిని యిష్టముండదు కదా?

లూకా 4:16–31లో, తన స్వగ్రామమైన నజరేతులో యేసు నిరాదరణపొందిన కథ ఉంది. నా తొలి సువార్త కూడిక 1955లో లోన్ ఉల్ఫ్, ఓక్లహోమాలో. నేను పెరుగుతున్న రోజుల్లో, మేము ఎక్కువగా తిరుగుతుండేవారం. నేనైతే అయిదు సంవత్సరాలపాటు లోన్ ఉల్ఫ్ స్కూలుకు వెళ్లాను. అది నేను పుట్టిన నా స్వగ్రామం అని చెప్పవచ్చు. ఆరంభ కాలపు సువార్త ప్రకటన జరిగించేటప్పుడు అక్కడ క్రైస్తవులు నాకు మంచి సపోర్టు యిచ్చారు – వారు నన్ను నిరాకరించితే ఎలాగుండేది? ఒకవేళ యిప్పుడు నేను ప్రసంగీకుడనై యుండకపోవచ్చు. స్వస్థలంలో ప్రసంగించడానికి క్రీస్తు వెళ్లినప్పుడు, ఆయన నిరాకరింపబడ్డారు. యూదా ప్రజలందరు సంపూర్ణంగా నిరాకరించిన దానికి ఆయన నజరేతులో నిరాకరింపబడడం ముందు చర్య అయ్యుండవచ్చు.

క్రీస్తు నిరాకరింపబడడమనే ఈ కథ నాలుగు సువార్త రచనలలోను ఉంది.[3] వీటిలో పూర్తిగా కన్పించే వర్ణన లూకాలో ఉంది, దాన్ని నేను ప్రాథమికంగా వాడుకొంటాను. మొదట మనం కథను సాధారణంగా చదువుదాం. ఆ తరువాత దానిలోనుండి పాఠాలు తీసికొందాం. అప్పుడు నేను ప్రత్యేకించిన ప్రశ్నను అడుగుతాను: "ఆ తిరస్కారాన్ని ప్రభువు ఎలా ఎదుర్కొని తన పనిని కొనసాగించాడు?"

## యేసు తిరస్కరింపబడుట

మన లేఖన భాగం యిలా ప్రారంభమౌతుంది: "తరువాత ఆయన తాను పెరిగిన నజరేతునకు వచ్చెను" (16ఎ వ.). అది యేసు పెరిగిన చిన్న బస్తీ.[4] అది గలిలయ దేశంలో ఉంది, యెరూషలేముకు అది ఉత్తర దిశగా ఉంటుంది. యొర్దాను నదికిని మధ్యధార సముద్రానికి మధ్య ఉంటుంది.

"తన వాడుకచొప్పున విశ్రాంతి దినమందు సమాజమందిరములోనికి వెళ్లి ..." (16బి వ). ప్రతి సబ్బాతు దినాన సమాజమందిరపు కార్యక్రమాలకు వెళ్లడం ఆయనకు అలవాటు. "ఎప్పటివలెనే ఆయన సమాజమందిరమునకు వెళ్లెను" అని The New Century Version అంది. ఆరాధనకు నమ్మకంగా వెళ్లడం కేవలం అలవాటు మాత్రమే అయ్యుండక, అది కలిగియుండవలసిన మంచి అలవాటైయుంది.

తరువాత కాలపు రబ్బీల రచనలనుండి సమాజమందిరపు సేవలనుగూర్చి మనకు కొంత తెలుసు. షేమానును అందరు కలిసి వల్లించడంతో కార్యక్రమం ఆరంభమౌతుంది. (ఇది ద్వితీయో. 6:4–9).[5] కొన్ని ప్రార్థనలు చేసిన తరువాత, ధర్మశాస్త్రంలో కొంత భాగం చదువబడుతుంది. తరువాత ప్రవక్తలలో నుండి చదువుతారు. ఆ పరిచర్యను ఆయనే చేస్తానన్నారో, లేక ఆయన దానిని చేయడానికి అడిగారో తెలియదు.

"చదువుటకై నిలుచుండగా, ప్రవక్తయైన యెషయా గ్రంథము ఆయన చేతి కియ్యబడెను" (16సి, 17ఎ వ.). పరిచారకునిచే[6] అది ఆయన కియ్యబడింది. (20 వ). ఆ పరిచారకుడు సమాజమందిరపు ఉద్యోగి. అతని స్వాదీనంలో అక్కడ ఉన్న వస్తువులన్నీ, లేఖనాలతో పాటు ఉంటాయి.[7] ఈ మనుష్యులు సబ్బాతు బదులను కూడా గడుపుతారు. వారు కొన్ని విషయాలలో మన పరిచారకులుగా వ్యవహరిస్తారు.

ఆ పరిచారకుడు యెషయా గ్రంథపు చుట్ట "మందసం" అనబడే పెట్టెలో నుండి తీసియుండవచ్చు. ఆ చర్మపు చుట్టలు పెద్దవి. అవి మూడు నాల్గు అడుగుల పొడవుగలవైయుంటాయి. యెషయా పెద్ద పుస్తకంగా పూర్తిగా ఒక చుట్టలో చుట్టి ఉండేది. ఆ పరిచారకుడు దానిని యేసు చేతికి యిచ్చాడు.

"ఆయన గ్రంథము విప్పగా" (17బి, సి వ.). గతంలో చదివిన చోటు నుండి గ్రంథాన్ని అటు యిటూ త్రిప్పి, తాను కోరుకున్న చోటును కనుగొన్నారు. ఆ దినాల్లో అధ్యాయాలు వచనాలు ఉండేవి కావు. ఆ గ్రంథంతో ప్రభువు ఎంతో పరిచయం కలవాడైయున్నాడు. ఆయన కనుగొన్న లేఖనం నేడు యెషయా 61:1, 2గా గుర్తింపబడింది. అందులో యిలా ఉంది:

> ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది, బీదలకు[8] సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును నలిగిన వారిని విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు (18, 19 వచనాలు).[9]

కొన్ని భాగాలు మెస్సీయాకు చెందినవా కాదా అనేదాని మీద కొన్ని భిన్నాభిప్రాయాలున్నా, యెషయాలోని ఈ విషయం మీద ఏ భేదాభిప్రాయం లేదు. ఈ మాటలు మెస్సీయాను గూర్చి మాట్లాడినవేనని ప్రతి రబ్బీ నమ్మాడు. మెస్సీయా వచ్చినప్పుడు దేవుని ఆత్మ ఆయన మీద ఉంటాడు. ఆయన బీదలకు సువార్త ప్రకటిస్తాడు. బంధింపబడినవారిని ఆయన విడిపిస్తాడు. బంధింపబడినవారు అంటే, యుద్ధ ఖైదీలుగా పట్టుబడినవారని ఆ పదం వర్ణిస్తుంది. గుడ్డివారికి ఆయన చూపును పునరుద్ధరిస్తాడు.

మెస్సీయా పనిగా నీవు చదివే విషయాలు మొదట అక్షరార్థంగా ఆలోచించి చూడు. ఎందుకంటె, ప్రస్తావింపబడిన సంగతులు కొన్నింటిని ఆయన నెరవేర్చారు. తరువాత ఆత్మసంబంధమైన భావంతో ఆలోచించు. చెరలోనున్న వారిని విడిపించడమనేది సాతాను బంధీ గృహంలోనున్న వారిని విడుదల చేయడానికి సంబంధించినది. అలాగే, క్రీస్తు కేవలం భౌతికమైన అంధులను బాగుచేయడం మాత్రమేగాక, ఆయన ఆత్మసంబంధమైన అంధులను కూడా బాగుచేస్తాడు.

లేఖనంలో నున్న తరువాత భాగం చాల ఆసక్తికరంగా ఉంటుంది: "నలిగిన వారిని విడిపించుట" మెస్సీయా పని. ఈ భావన యెషయా 61:1, 2నుండి కాక 58:6 నుండి వచ్చినట్టుంది. యేసు యిక్కడ ఆగి, ఈ రిఫరెన్సుకు చర్మపు చుట్టను (మడిచి) చుట్టి దాని చదివి, తిరిగి 61వ అధ్యాయంగా మనం ఎరిగిన దానికి తిప్పి ఉండవచ్చు. ఇలా చేయాలంటే ప్రభువు యెషయా గ్రంథముతో ఎంత పరిచయం గలవాడైయుండాలో ఆలోచించు.

యెషయా 61లోని లేఖన భాగం "ప్రభువు హితవత్సరము ప్రకటించుట" తో ముగించబడుతుంది (లూకా 4:19). ప్రభువు హితవత్సరమనేది క్యాలండరు సంవత్సరాన్ని గూర్చి మాట్లాడింది కాదు. కాని ప్రతిది చక్కపరచబడే సమయాన్ని గూర్చి తెలుపబడింది.

ప్రభువు హితవత్సరమనేది జుబిలీ సంవత్సరానికి సంబంధించినదిగా – పాత నిబంధనపై ఆధారపడియుండవచ్చు[10] యూదులు ఏడు సంవత్సరాల చక్రాన్ని పాటిస్తారు. ప్రతి ఏడవ సంవత్సరం భూమిని సాగుచేయక విడిచిపెట్టాలి. ఈ ఏడు సంవత్సరాల చక్రం ఏడు మార్లు తిరిగిన పిమ్మట అంటే 49 సంవత్సరాల తరువాత – అంటే 50వ సంవత్సరం జుబిలీ సంవత్సరమై ఉంటుంది. ఆ సంవత్సరములో అప్పులు రద్దుకావాలి, బానిసలు విడిపింపబడాలి, తొలిగా భూమి ఎవరికి పంపిణీచేయబడిందో అది వారికి తిరిగి పునరుద్ధరింపబడాలి. ప్రజలు తిరిగి ప్రారంభించేది ఈ హితవత్సరం. ఈ ఏడేండ్ల చక్రం విషయంలోను యూదులు ఎంత శ్రద్ధగా కార్యాలు జరిగించారో మనకు తెలియదు. అయితే మెస్సీయా వచ్చి సమస్తము చక్కపరచే సంవత్సరం కొరకు యూదులు కనిపెట్టుతూ వచ్చారు.

యెషయా నుండి చదవడం ప్రభువు ముగించిన మీదట "ఆయన గ్రంథము చుట్టి" అంటే, ఆయన గ్రంథాన్ని చుట్టారు; అది పరిచారకునికి అప్పగించి, ఆయన కూర్చున్నారు (20బి వ.). మనుష్యులు చదవడానికి నిలబడి, ఉపదేశించడానికి కూర్చుంటారు. అప్పుడే చదివిన లేఖన భాగాన్ని వివరించడానికి క్రీస్తు సిద్ధంగా ఉన్నారు. "సమాజమందిరములో కూర్చున్న వారందరు ఆయనను తేరి" చూచారు (20సి వ.). ఆ వ్యక్తిని గూర్చిన దేదో, ఆయన దాన్ని చదివిన తీరు, వారి ఆలోచనలను రేపాయి. ఎదురు చూపులతో కూడిన వాతావరణం నెలకొన్నది. ప్రతివాని కన్ను యేసుపై ఉంది.

"ఆయన – నేడు మీ వినికిడిలో ఈ లేఖనము నెరవేరినదని వారితో చెప్పసాగెను" (21 వ.). గతంలో జరిగిపోయిన దాని గూర్చిగాని, భవిష్యత్తులో జరుగబోయేదాని యిది పలుకలేదు. దీని వర్తింపు యెరూషలేమునో లేక మరో చోటనో జరిగేది కాదు. అది ప్రస్తుతానికి, అది యిక్కడికే సూచింపబడింది. నేడు మీ వినికిడిలో ఈ లేఖనము నెరవేరినది. ఆయన అక్కడ జరిగించేది లేఖనాన్ని నెరవేర్చడమే – ఆయనయే మెస్సీయా!

క్రీస్తు దాదాపుగా 30 సంవత్సరాలుగా కలిసియున్న జనులతోనే సమాజమందిర మంతయు నింపబడియుంది. ఆయన వారిలో ఎక్కువ మందితో కలిసి పెరిగారు. వారిని ప్రేమించడం ఆయన నేర్చుకున్నారు. ఆయనను మెస్సీయగా అంగీకరించడానికి వారికి అవకాశం లభించింది. యెషయా వ్రాసిన దీవెనలు పొంద వారికి తరుణం లభించింది.

అయితే వారు దానికి ఎలా ప్రత్యుత్తరమిచ్చారు? మొదట్లో, అందరు ఆయనను గూర్చి సద్భావనతోనే ఉన్నారు. "అప్పుడందరును ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుచు, ఆయన నోటనుండి వచ్చిన దయగల మాటల కాశ్చర్యపడి – ఈయన యోసేపు కుమారుడు కాడా? అని చెప్పుకొనుచుండగా" (22 వ.). బాలుడుగాను, యౌవనస్థుడుగాను వారు ఎరిగిన ఆయనను గూర్చి ఆశ్చర్యపడ్డారు. ఆయన చేసినపెట్టె నా యింటిలో ఉంది, ఆయన బాగుచేసిన నాగలి మా యింటనున్నది. ఆయన మంచిగా పని చేశాడు గదా! ఇంత బాగా మాట్లాడడానికి ఆయన ఎప్పుడు నేర్చుకున్నాడు? అని వారు అనుకొనడాన్ని

నేను ఊహించగలను. తరువాత, సందేహం వారి మనస్సుల్లో చొచ్చుకుంది. కథలో ఈ భాగాన్ని గూర్చి మత్తయి యిలా వర్ణించాడు:

> వారాశ్చర్యపడి – ఈ జ్ఞానమును ఈ అద్భుతములును ఇతనికెక్కడ నుండి వచ్చినవి? ఇతడు వడ్లవాని కుమారుడు కాడా? [11] ఇతని తల్లి పేరు మరియ కాదా? యాకోబు యోసేపు సీమోను యూదాయనువారు ఇతని సహోదరులు కారా? ఇతని సోదరీమణులందరు మనతోనే యున్నారు కారా? ఇతనికి ఈ కార్యములన్నియు ఎక్కడనుండి వచ్చెనని చెప్పుకొని ఆయన విషయమై అభ్యంతరపడిరి (మత్తయి 13:54బి–57ఎ; మార్కు 6:3 చూడు).

వారి మధ్య యేసు యొక్క భౌతిక జీవితం, ఆయన నిజముగా ఎవరో చూడలేని దుస్థితికి వారిని నడిపించింది. ఆయన వారికి కొయ్య సామానులు చేశారు, వారి పనిముట్లను బాగు చేశారు. ఆయన అంత ఆశ్చర్యంగా మాట్లాడుతున్నా, కేవలం స్వగ్రామపు వాడు గనుక వారు అభ్యంతరపడ్డారు. అవమానించబడినట్టు భావించారు. వారి సమస్య అవిశ్వాసమని మత్తయి మార్కులు అంటున్నారు. (మత్తయి 13:58; మార్కు 6:6). ప్రభువును వెంబడించే అవకాశం వారికుంది అయితే వారు విశ్వసింప నిరాకరించారు.

ప్రభువు వారి కామెంట్లు వినియుండవచ్చు. దానితో పాటు వారి తలంపులను ఆయన ఎరుగగలవాడై యున్నాడు (యోహాను 2:25). ఆయన వారిని చూచి–వైద్యుడా, "నిన్ను నీవే స్వస్థపరచుకొనుము అను సామెత" చెప్పారు (లూకా 4:23ఎ). "నీవు మా సమస్యలను పరిష్కరించకముందు నీవాటిని నీవే చక్కచేసికోమని దాని భావం." ఇక్కడ అది కొంచం తేడాగా వినియోగించబడింది. వారి మనోభావాలను ప్రతిధ్వనించుతూ ఆయన యింకా యిలా అన్నారు: "కపెర్నహూములో ఏ కార్యములు నీవు చేసితివని మేము వింటిమో, ఆ కార్యములు ఈ నీ స్వదేశమందును చేయుమని మీరు నాతో నిశ్చయముగా చెప్పుదురనెను" (23బి). కపెర్నహూములో నీవు చేసినట్టు ఇక్కడను జరిగించి నిన్ను నీవు నిరూపించుకొమ్మని, వైద్యుని ఉపమానం యిక్కడ ఉపయోగింపబడింది.

ఇరవై మైళ్లలోపు నున్న కపెర్నహూములో యేసు ఏమి చేశారో ఆ సమాజ మందిరములో నున్న వారికందరికి తెలుసు.[12] ఆయన చేసిన యితర అద్భుతములను గూర్చి కూడా వారు వినియుండవచ్చు (లూకా 7:17 చూడు). ఆ ప్రదేశం గుండా ఆయన పయనించియుండగా క్రీస్తు చేసిన వాటిని చూచియు వినియుండ అనేక అవకాశాలు వారికి యివ్వబడ్డాయి (లూకా 8:1 చూడు).[13] వాటిలో ఏదియు వారికి సరిపోయియుండలేదు. వారు ఒక సూచక క్రియను అడుగగోరుతున్నారు వారికని ఒక వింతైన కార్యము చేయకోరుతున్నారు. అది విశ్వాసాన్ని గాక అవిశ్వాసాన్ని వ్యక్తపరచడమై ఉంది.

మరియు ఆయన–ఏ "ప్రవక్తయు స్వదేశమందు హితుడుకాడని మితో నిశ్చయముగా చెప్పుచున్నాను" అని అన్నారు (లూకా 4:24). "– ప్రవక్త తన దేశములోను తన బంధువులలోను తన యింటివారిలోను తప్ప మరి ఎక్కడను ఘనహీనుడు కాడని చెప్పెను" (మార్కు 6:4). ఈ సామెత ఎల్లవేళలా నిజము కాదు, అయితే అది సాధారణంగా

నిజమైయుంటుంది. తరచుగా, మన జీవితమంతా వ్యక్తులను ఎరిగియున్నప్పుడు, వారి సాధనలను మనం గుర్తించి, వారిని అభినందించడం చాలా కష్టంగా ఉంటుంది.

> ఏలీయా దినములయందు మూడేండ్ల ఆరు నెలలు ఆకాశము మూయబడి దేశమందంతటను గొప్ప కరవు సంభవించినప్పుడు, ఇశ్రాయేలులో అనేకమంది విధవరాండ్రుండినను, ఏలీయా సీదోనులోని సారెపతు అను ఊరిలో ఉన్న యొక విధవరాలి యొద్దకేగాని మరి ఎవరి యొద్దకును పంపబడలేదు (లూకా 4:25, 26).

ఇంతకు ఆయన చెప్పేదేమంటే, "నేను ప్రవక్తల యొక్క ఆత్మలో నేను వచ్చాను. ఏలీయా కాలంలో, దేవుడు దేశానికి వెలుపలికి ప్రవక్తను పంపాడు. ఏలీయా యూదా స్త్రీలకు సహాయం చేసియుండేవాడే. అయితే అన్యురాలైన సారెపతు విధవరాలికి అతడు సహాయపడేలా దేవుడు ఏర్పరచాడు."[14]

క్రీస్తు మరొక ఉదాహరణ నిచ్చారు: "మరియు ప్రవక్తయైన ఎలీషా కాలమందు ఇశ్రాయేలులో అనేక కుష్ఠరోగులుండినను, సిరియ దేశస్థుడైన నయమాను తప్ప మరి ఎవడును శుద్ధినొందలేదని నేను మితో నిశ్చయముగా చెప్పుచున్నాను" (27 వ.). ఎలీషా ఏలీయా వెంట వచ్చినవాడే. అతడు అనేక మంది యూదా కుష్ఠరోగులను బాగుచేసేవాడే. అయితే దేవుని కటాక్షంలో అతడు అన్యజనుడైన కుష్ఠరోగిని బాగుచేయగలిగాడు. ప్రభువైన యేసు దినాల్లో, యూదులకు కోపం రేపాలంటే, దేవుడు అన్యజనులయందు కూడా అక్కర కలిగియున్నాడని చూచిస్తే చాలు!

ప్రభువు చెప్పిన ఉదాహరణలకు ప్రజలు ఎలా స్పందించారు? బైబిలు ఏమంటుంది? ఈ మాటలు విన్నతోడనే సమాజమందిరములోనున్న జనులందరు విశ్వాసంతో నింపబడ్డారు అని అంటుందా? లేదు! "సమాజమందిరములో ఉన్నవారందరు ఆ మాట విని ఆగ్రహముతో నిండుకొని"రి (28 వ.).

సమాజమందిర సేవలోని సహజ మర్యాదను విడిచిపెట్టి, వారు మతిలేని మూకగా తయారయ్యారు.[15] వారు "లేచి ఆయనను పట్టణములో నుండి వెళ్లగొట్టి, ఆయనను తలక్రిందుగా పడద్రోయవలెనని తమ పట్టణము కట్టబడిన కొండపేటవరకు ఆయనను తీసికొని పోయిరి" (29 వ.). నజరేతు లెబానోను అంచున కట్టబడి, గలిలయలోని దక్షణపు వైపుకు వ్యాపించియుంది. ధారుణమైన వారి ఉద్దేశానికి అందులోని ఎత్తు స్థలాల్లో ఏదైనా సరిపోయేదే.

ఆయనను తలక్రిందుగా పడవేయడానికి వారు తోడుకొనిపోయారు (29బి వ.). ఆయన మెస్సీయా అయ్యున్నట్టు గుప్తంచేసి ఆయన మాట్లాడినందున, దేవదూషణ చేసినట్టు వారాయనకు తీర్పు తీర్చియుండవచ్చు. అలాటి పాపాన్ని రాళ్లతో కొట్టి చంపడంగా నియమించబడింది (లేవీ. 24:16). రాళ్లతో కొట్టడమంటే, రాళ్లను చేతపట్టి దోషిమీద గట్టిగా కొట్టి చంపడం. అయినా కొన్నిసార్లు, దోషిని క్రిందికి పడద్రోసి, రాళ్లు అతని మీదికి దొర్లిస్తారు. ఇలాటిది నజరేతు పుర వాసులు చేయబూనినట్టున్నారు.

వారు ఏది ఉద్దేశించినా, "ఆయన వారి మధ్యనుండి దాటి తన మార్గమున వెళ్లిపోయెను" అని 30వ వచనం అంటుంది. అలా తప్పించుకొనడంలో ఆయన అద్భుతం

చేశారా లేక (దేవాలయాన్ని శుద్ధీకరించినప్పుడు రూకలు మార్చువారిని తోలి వేసినట్టు) ఆయన తన శక్తియొక్క ప్రభావాన్నేమైనా కనుపరచారా?[16] మనం దాన్ని ఎన్నడే తెలిసికోలేం – కనీసం ఈ జీవిత కాలంలో తెలిసికోలేం. ఆయన గడియ యింకను రాలేదు గనుక (యోహాను 7:30; 8:20), అవసరం ఏదైయుందో, దానిని ఆయన జరిగించారు. అప్పుడు ఆయన నజరేతును విడిచిపెట్టారు. మనకు తెలిసినంతవరకు అది కడసారి దర్శనం.[17]

## తిరస్కారాన్ని యేసు ఎలా ఎదుర్కొన్నారు

అది ఎంత దుఃఖకరమైన కథయైయుంది! యేసు తన స్వస్థలంలో నిరాకరించబడ్డారు! ప్రస్తుతపు మన ప్రశ్న ఏమంటే – దీనిని ప్రభువు ఎలా ఎదుర్కొన్నారు? తిరస్కారాన్ని ఎదుర్కొని దాన్ని జయించేలా క్రీస్తుకు సామర్థ్యం కలిగించింది ఏది? తిరస్కారము మన మార్గంలో ఎదురైతే దానిని చేపట్టేది ఎలా? మన లేఖన భాగానికి సంబంధించిన ఏడు సలహాలు యిక్కడున్నాయి:[18]

1. తిరస్కారాన్ని ఆయన ఎలా ఎదుర్కొగలిగాడంటే, ముందుగానే ఆయన దాన్ని ఎదురుచూచారు (మార్కు 8:31; లూకా 17:25లు చూడు). అది ఆయన పనిలో భాగమైయుంది. తిరస్కారంలేకుండాలంటే, నీవు దేనికీ సాహసింపకూడదు. నీ చేయి బయటపెట్టనంతకాలం అది ఎన్నడే తుంచివేయబడదు – అయితే నీవు దేనినీ చేరలేవు. (దేనినీ అందుకోలేవు). తిరస్కారాన్ని ఎదురుచూచినందున మానసికంగా అది ఆయనను సిద్ధపరచింది.

2. తిరస్కారాన్ని ఆయన ఎలా ఎదుర్కొగలిగాడంటే, ఆయనకు దేవునితో ప్రత్యేకమైన సంబంధం ఉంది. ఆ బాంధవ్యం యెషయా ప్రవచనమునందు దాగి ఉంది: "ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను" (లూకా 4:18; అపో. 10:38 చూడు). ఆ అభిషేకము ఆయన బాప్తిస్మం పొందినప్పుడు జరిగింది–అప్పుడు పరిశుద్ధాత్మ ఆయన మీదికి దిగివచ్చాడు (లూకా 3:22). ఆ గడియనుండి, ఆయన ఆత్మతో నిండిన వాడని లూకా సూచించాడు (4:1; 14వ చూడు). తన ప్రార్థనా జీవితంతో ఆయన తన బాంధవ్యాన్ని ఎప్పటికప్పుడు సరిక్రొత్తదిగా నిలుపుకున్నాడు (5:16; 6:12; 9:28; 11:1). ఆయన మనుష్యులచే తిరస్కరింపబడినా, దేవునిచే ఎన్నడును ఆయన తిరస్కరింపబడలేదు (2 తిమోతి 4:16,17 చూడు).

3. సమాజమందిరపు సేవలకు ఆయన క్రమంగా హాజరైయున్నందున ఆయన తిరస్కారాన్ని ఎదుర్కొగలిగాడు. సమాజమందిరమునకు వెళ్లడం ఆయనకు వాడుకగా ఉన్నట్టు మనం ముందుగానే చూచాం. "నాకు బహిరంగ ఆరాధనా కూడికలు అవసరంలేదని" ఎవరైనా చెప్పగలిగినట్టయితే, అది ప్రభువైన యేసైయుండాలి. అయినా, దేవుని ప్రజలు చదవడానికి లేక ఆరాధించడానికి కూడినప్పుడు, ఆయన వారితో నుండ గోరాడు.

ఆనాటి దేవుని ప్రజలు ఎలాగున్నారనే ప్రశ్నకు బదులివ్వడానికి క్రీస్తు జీవితపు పఠనంలో చాలినంత సమాచారముంది: మొత్తం మీద, ఇశ్రాయేలీయులు భక్తిగలిగి

యున్నారు? వారు నిజాయితీగల ప్రజలైయున్నారా? దేవుని యందలి విశ్వాస ప్రేమలతో వారు నిండియున్నారా లేక ఆత్మసంబంధంగా వారు అట్టడుగున నిలిచియున్నారా? "అది వేషధారులతో నిండియున్నందున నేను సమాజమందిరానికి పోను" అని ఆయన సులభంగా చెప్పగలిగియుండేవాడే. "వారికంటే నేను శ్రేష్ఠుడను" అని ఆయన యథార్థంగా చెప్పియుండేవాడే. ఆరాధకులకు దేవునితో పరిపూర్ణమైన సంబంధం ఉన్నందున యేసు సమాజమందిరమునకు వెళ్లియుండలేదు. కాని దేవునితో తన సొంత సంబంధం ఆయన వృద్ధిపరచుకొనగోరి ఆయన వెళ్లారు.

నేడు, మనం సంఘంతో ఆరాధిస్తాం. సమాజమందిరములో కాదు – అయితే మనకు ప్రభువు యొక్క తత్వం అవసరం (1 పేతురు 2:21). క్రమబద్ధంగా మనం కూడి ఒకరినొకరము పురికొల్పుకోవాలి (హెబ్రీ. 10:24, 25). లోకంలో మనం తిరస్కరింపబడినప్పుడు, క్రీస్తు చూపిన సోదర సోదరీమణుల ఆదరణ మనలను బలపరచుతుంది.

4. ఆయన లేఖనాలను ఎరుగును గనుక తిరస్కారాన్ని ఆయన ఎదుర్కోగలిగారు. ఆయన చర్మపు చుట్టను మడుస్తూ, తాను కోరిన లేఖన భాగం వచ్చేవరకు దానిని తిప్పడాన్ని ఒక్కసారి తలంచు. ఈ (సలహాలు) సూచనలన్నీ ఎక్కడికి నడిపిస్తున్నాయో చూస్తున్నావా? మనలను బలపరచడానికి దేవుడు అనేక ఆధారాలను ప్రసాదించారు, ఆయనతో మనకు ఉండే ప్రధాన సంబంధమైన ప్రార్థనను మనకు దయచేశారు. ఆదరించు ఆయన స్వరాన్ని మనం వినగలుగునట్టు ఆయన బైబిలును అనుగ్రహించారు. కలిసికొని ఒకరినొకరు ఆదరించుకొనునట్టు ఆయన అవకాశాన్ని కల్పించారు. విషాధకరంగా, పరలోకసంబంధమైన ఈ మూలాలను మనలో అనేకులం వినియోగించుకోం. అయితే తిరస్కారాన్ని ఎదుర్కొన్నప్పుడు, మనం ఎందుకు చితికిపోయామో ఆశ్చర్యపడుతూ ఉంటాం.

5. ఆయన తానెవరో తెలుసుకున్నవాడు గనుక దేవుని ప్రణాళికలో తన స్థానం ఆయనకు తెలుసును కనుక ఆయన తిరస్కారాన్ని ఎదుర్కొన్నాడు. ఆయన మెస్సీయా 61ని చదివాడు. అటు తరువాత అది తనను గూర్చి చెప్తోందని ప్రకటించాడు. నేను "దేవుడేదైతే నన్ను చేయమన్నాడో దానిని నేను చేస్తాను." తరచుగా, మనం తిరస్కారాన్ని వ్యక్తిగతమైన దుర్బలత్వంవలన ఎదుర్కొనలేం. దేవుని నిర్ణయంలో మన స్థానమేమిటో ఎల్లప్పుడూ తెలుసుకోలేం. మనం ప్రత్యేకమైన వారమని, మనం దేవుని మనుజులమని తెలుసుకోలేం. మీరు కనుక క్రైస్తవులైనట్టయితే, నీవు క్రీస్తు మనిషివి, లేక క్రీస్తు స్త్రీవి. దేవుడు నీ కొరకొక నిర్ణయాన్ని కలిగి ఉన్నాడు. ఆ సత్యాన్ని నీవు నమ్ము.

6. ఆయన తిరస్కరింపబడినా, మేలైన దానినే చేయ ఆయన సమర్పించుకొన్నందున ఆయన తిరస్కారాన్ని ఎదుర్కొన్నారు. నజరేతులోని ప్రజలతో ఆయన మాట్లాడినప్పుడు, ఆయన చెప్పదలచుకొన్నది వారు అంగీకరింపరనే నిజాన్ని ఆయన ఎరిగిన వారై యున్నారు – అయినా ఆయన దాన్ని చెప్పక మానలేదు. మనం నిరాకరింప బడినప్పుడు, దేవుడు కోరిన దానిని మనం జరిగించామనే తెలివి మనలను ఆదరిస్తుంది.

7. విరమించుకునేవరకు నిరాశపరచేలా తిరస్కారానికి ఆయన అనుమతించలేదు గనుక తిరస్కారాన్ని ఆయన ఎదుర్కొగలిగారు. నమ్మకస్థులుగా లేని అనేకమంది క్రైస్తవులు

ఈ పాఠం వలన మేలు పొందగలరు. ఇందులో నేను నొక్కిచెప్పేది లోకంచేత నిరాకరింపబడడం. మన లేఖన భాగాలలో, ప్రభువు లోకంచే నిరాకరింపబడలేదు. కాని దేవుని ప్రజలని చెప్పుకునే స్త్రీ పురుషుల వలన ఆయన తిరస్కరింపబడ్డారు. ఆయన సంత వీధిలో కాదు, దేవుని ఆరాధించడానికి కట్టబడిన మందిరంలో ఆయన తిరస్కరింపబడ్డారు.

దేవుని ఆరాధించడంలోను, ప్రభువును సేవించడంలోను ఒకప్పుడు నమ్మకంగా ఉండిన అనేకమంది క్రైస్తవులను నేనేరుగుదును. తరువాత, యితర క్రైస్తవులచే వారి "మనోభావాలు గాయపడ్డాయి." తత్ ఫలితంగా, వారు సంఘాన్ని విడిచిపెట్టారు. ప్రభువు జనులతో యిక ఎన్నడు ఎలాటి సంబంధం ఉండ కూడదని శపథం చేశారు.

దైవమైన యేసు ప్రజలచే తిరస్కరించబడడం మాత్రమే కాదు. వారు ఆయనను చంప ప్రయత్నించారు కూడా. నాకు తెలిసినంతవరకు అవిశ్వాసులైన క్రైస్తవులను సంఘంలోని ఇతర సభ్యులు ప్రాణాపాయం కలిగిస్తామని బెదిరించ లేదు. బహిరంగపు ఆరాధన విషయంలో యిది ఆయనను భయపెట్టిందా?

సమాజమందిరంలో యికెన్నడును ఆరాధించ కూడదనే తీర్మానానికి ఆయన వచ్చారా? "నేనంటే వారికి యిష్టం లేకపోతే నాకేమీ ఫరవాలేదు" అని ఆయన అన్నారా? లూకా దాఖలుచేసిన దాని ప్రకారం, తరువాత క్రీస్తు కపెర్నహూములోని సమాజ మందిరానికి వెళ్లారు (4:31, 33).[19] ఒక సమాజమందిరపు ఆరాధనలో ఆయన నిరాకరింపబడినప్పుడు, ఆయన మరొక దానిలో హాజరయ్యారు! మేలైనది చేయు తన తీర్మానాన్ని లేక సమర్పణను, మానవ బలహీనతలను తాకడానికి ఆయన ఒప్పుకోలేదు.

తిరస్కారం ఆయనను ఎంతగా కలతపరచినా, దానివలన నిద్రలేని ఎన్ని రాత్రులు వచ్చినా, నీవు ఏమైయుండాలో ఏమి జరిగించాలో అనేదాని నుండి ఎవరును దూరం చేయకుండేలా తీర్మానం కలిగియుండు. ప్రభువు పట్ల యిలాటి సమర్పణతో, జీవితంలో ఎదురయ్యే ఏలాటి తిరస్కారాన్నైనా ఎదుర్కొగలవు. నాతో కలిసి ప్రార్థించు:

> పరలోకమందున్న మా తండ్రీ, మమ్మును క్రీస్తునందున్న మా సహోదర సహోదరీలను నాశనం చేయడానికి అపవాది చేయగలిగిదంతా చేస్తున్నాడు. మమ్మును నిరాశపరచి, నీ మార్గంనుండి మమ్మును తొలిగించాలని వాడు ప్రయత్నిస్తున్నట్టు మేమెరుగుదుము. మా మనస్సులపై అపవాది ఆలాటి పట్టును సంపాదించుకోలేడు. మిమ్మును ప్రేమించి తమరు మా కొరకు చేసిన దానినంతటిని అభినందించగలిగేలా మాకు సహాయం చేయండి. మేము తిరస్కరింపబడినప్పుడు, మమ్మును లయపరచకయు, తప్పిపోకయు ఉండునట్లు మమ్మును బలపరచండి. యేసు నామములో, ఆమెన్.

## ముగింపు

తిరస్కారాన్ని జయించడానికి దేవునితో నీకు ప్రత్యేకమైన సంబంధం ఉండాలి. ఈ సంబంధం బాప్తిస్మంతో ఆరంభమౌతుంది. యేసు బాప్తిస్మంపొందినప్పుడు, ఆయన మీదికి దేవుని ఆత్మ దిగివచ్చాడు మరియు దేవుడు తన కుమారునిగా ఆయనను అంగీకరించి సాక్ష్యమిచ్చాడు. (మత్తయి 3:16, 17). నీవు బాప్తిస్మం పొందినప్పుడు, దేవుడు తన

ఆత్మను నీ మీదికి పంపుతూ, నిన్ను తన కుమారుడని గుర్తిస్తాడు (అపొ. 2:38; గలతీ. 4:6, 7).[20] నీవు బాప్తిస్మంపొందిన తరువాత, ప్రభువుకు నమ్మకంగా ఉంటు, నీవు ఆ బాంధవ్యాన్ని కొనసాగించుకోవాలి. ఈ విధానంలో మాత్రమే నీవు బలముకలిగి తిరస్కారాన్ని ఎదుర్కోగలవు.

విశ్వాసము, విధేయతవలన నీవు దేవుని కుమారుడుగా రూపొందవా? నీవు యింతకు ముందే దేవుని బిడ్డవైయుంటే, తిరస్కారంచేత నీవు నిరాశపడిపోయి, నమ్మకస్థుడవు కాకయే నిలిచిపోయావా? "ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి భయపడకుడి గాని, ఆత్మను దేహమును కూడా నరకములో నశింపజేయశక్తిగల వానికి మిక్కిలి భయపడుడి" అని ప్రభువు అన్నారు (మత్తయి 10:28). ప్రభువు యొక్క ఆలోచనలను అభినందించగలగడానికి, దీన్ని కూడా చెప్పనిమ్ము – "ఈ జీవిత కాలం మట్టుకే తిరస్కరించే వారికి భయపడకు, నిత్యత్వంలో నిన్ను నిరాకరించేవానికి మిక్కిలి భయపడు." నీవు బాప్తిస్మం పొందవలసియున్నా (గలతీ. 3:26, 27), మొదటి ప్రేమకు పునరుద్ధరింపబడాలన్నా (ప్రకటన 2:4), నీ విధేయతను – ఒక క్షణం కూడా ఆలస్యం చేయకు.

సూచనలు

[1]యిర్మీయా 20:7, 8 చూడు. యిర్మీయా గ్రంథంలో అయిదు ఫిర్యాదు భాగాలున్నాయి. [2]తిరస్కరింపబడిన నీ ఉదాహరణలను వినియోగించు. (నావాటికి బదులు). [3]మత్తయి, మార్కులు వేరైన సందర్భాన్ని చిత్రించినట్టు కొందరు తలస్తారు. కాని ఈ మూడును ఒకే విషయాన్ని బోధిస్తున్నాయని నేను తలంచుతున్నా (30వ సూచనను రివ్యూ చేయి). [4]"క్రీస్తు జీవితం, భాగం 1లో" నజరేతును గూర్చిన కామెంట్లను చూడు. [5]*Shema* అనేది హెబ్రీ పదం–బహు సంకుచితమైన భావాన్ని, ద్వితీయో. 6:4ను సూచిస్తుంది. అనుదిన ప్రార్థనల్లో వల్లించేటప్పుడు, ద్వితీయో. 6:4–9 మరియు 11:13–21, సంఖ్యా. 15:37–41 మరియు యింకా ఎక్కువైన దీవెనలను చేర్చుతుంది. [6]జవాబు (Dallas: Word Bibles, 1993), 1033 కష్టతరమైన, అభినందించబడని పని జరిగించేవాడు "attendant" – "minister" and "assistant" అంటే అక్షరార్థంగా "under-rower." [7]ఆ మనిషి సమాజమందిరం అధికారియని సూచింపబడలేదు (లూకా 8:41); అది మరొక అంతస్థు సమాజమందిరపు అధికారి అనేదాని "నీవు నమ్ము చున్నావా" అనే పాఠంలోని నోట్సు చూడు. [8]నలిగిన హృదయముగలవారిని బాగుచేయడాన్ని KJV చేర్చుతుంది. యెషయా 61:1లోని లేఖనానికి ఎక్కువ సన్నిహితంగా ఉండనుద్దేశించి లూకా దాన్ని కోట్ చేసియుండవచ్చు. లూకా పుస్తకమందు ఆది అక్షరాల్లో అది కన్పించకపోయినా, క్రీస్తు జరిగించ వచ్చిన పనుల్లో అది ఒకటి. [9]పేదలు, చెరసాలలో ఉండేవారు, అంధులు, బంధింపబడినవారు అనేవారిపట్ల క్రీస్తు అక్కర కనుపరచినట్టు గమనించవచ్చు, మనం కూడా ఎట్టివారమై యుండాలో ఆలాటి ప్రజలు సూచిస్తున్నారు. [10]సంవత్సరముపై ప్రాథమిక ఉపదేశం కొరకు లేవీ. 25, 27 చూడు.

[11]ఇతడు వడ్లవాడు కూడా అని వారడిగారు (మార్కు 6:3). చట్టబద్ధంగా తండ్రియైన వాడు వడ్రంగియై యుండడం మాత్రమే కాదు, ఆయన కూడా అదే వృత్తిని అభ్యసించాడు. [12]కపెర్నహూము నజరేతుకు ఈశాన్యంగా ఉంది–దేశపటం చూడు. [13]లూకా 7, 8 తరువాత మన పొందికలో 4వ సంఘటన పెడుతున్నాం. [14]ప్రభువు వారి ఉదాహరణలలో, అన్యజనుల పట్ల దేవునికిగల అక్కర చూపబడింది. అంటే, మెస్సీయ యూదులకొరకే గాక అన్యజనుల కొరకు కూడా వచ్చారని సూచించారు. [15]స్తెఫన్ ప్రసంగానికి సన్‌హెడ్రిన్ ఎలా స్పందించిందో దీనితో పోల్చి చూడు (అపొ. 7:54, 57–59ఎ). [16]ఆయన అద్భుతములను చేసియున్నట్టయితే, వారికి అది లభించింది కాని వారికి ఏమి అవసరమో అది లభించలేదు. [17]వారు ఆయనను తిరస్కరించారు, యిప్పుడు ఆయన వారిని తిరస్కరించును. [18]నా సలహాలు మన లేఖన భాగాన్ని ఖాళీ చేయలేవు. ప్రభువు పరిష్కారాన్ని ఎలా ఎదుర్కొన్నారో ఆలోచించడంలో ఈ లేఖనంపై కాలం గడుపు. నీవు యింకా

అధికమైన ఆలోచనతో రావచ్చు. [19]పొందికలో, యేసు తొలి జీవితం భాగంలో కథను లూకా 4:31లో ఉంచాం, అయినా నేను వివరించే విషయం సరియైనదే. [20]బాప్తిస్మమందు మనం పొందు ఆత్మకును, ప్రభువు వారు పొందిన ఆత్మకును వ్యత్యాసం ఉంది. ఆయన పొందినది అద్భుతములకు సంబంధించినది, మనకు పరిశుద్ధాత్మ అను వరమును ఆ ఉద్దేశంతో అనుగ్రహించలేదు. అయినా ఈ రెండు సమాంతరంగా ఉన్నాయి.